# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్

శుక్రవారం 7 నవంబర్ 2025 పేజీలు 8


## బీఆర్ఎస్‌కు ఓటేస్తే వృథా..
## కాంగ్రెస్ గెలిస్తే ఢిల్లీలో పోరాడుతం



హైదరాబాద్ పెన్ పవర్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌కు ఓటేస్తే వృథా అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం (నవంబర్ 6) తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు డబుల్ బెడ్ రూం ఇండ్ల సముదాయంలో జూబ్లీహిల్స్ ఓటర్లతో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ

-3 లో

# టిపిఎస్ "డైరెక్షన్"లో..!
# "మొక్కుబడి" కూల్చివేతలు..!

### అక్రమ నిర్మాణ దారులకు అనుకూలంగా టౌన్‌ప్లానింగ్ చర్యలు..

- అవును వాళ్ళు మున్సిపల్ అధికారులే..! అవి అక్రమ కట్టడాల కూల్చివేతలే..!
- "మొన్న గాగిల్లాపూర్- నిన్న మల్లంపేట్" ఎవరి మెప్పు పొందడానికో ఈ చర్యలు..?
- మున్సిపల్ కూల్చివేసేది అమావాస్యకో- పౌర్ణమికో..! అవికూడా "అరకొర" చర్యలే..!

- దుండిగల్ మున్సిపాలిటీలో ఆశ్చర్య పరుస్తున్న అధికారుల కూల్చివేతలు..
- అక్రమ నిర్మాణం పూర్తయ్యే వరకు, సహకరిస్తారు.. ఆతర్వాత చర్యల డ్రామా..!
- అక్రమార్కులతో ఒప్పందం..? అరకొర చర్యలతో సహకారం..?
- గతనెల అక్టోబర్ 13న గాగిల్లాపూర్ డ్రీమ్‌వన్‌లో అరకొర చర్యలే..!
- మరుసటి రోజే పనులు ప్రారంభం..! ఇప్పుడు మల్లంపేట్‌లోనూ అదే తరహా చర్యలు..!
- బహుశా నేటి నుండి మల్లంపేట్‌లోనూ పనులు ప్రారంభించే అవకాశం..?
- సరిగ్గా వారం తిరగకముందే నిర్మాణం, పూర్తి చేయడం ఖాయం అంటూ విమర్శలు..
- దుండిగల్ మున్సిపల్ చరిత్రలో "శాశ్వత చర్యలు" చేపట్టిన దాఖలాలు ఉన్నాయా..?
- ప్రశ్నించిన వారికి, పత్రికల్లో వచ్చిన వార్తా కథనాలకు సమాధానం మాత్రమే..!
- అక్రమార్కులతో కమిట్‌మెంట్‌లు కొన్ని..? నేతల సిఫార్సుల పేరిట మరి కొన్ని..!




పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

మేం కొద్దిగా కూల్చేస్తాం.. మీరు మళ్ళీ నిర్మించుకోండి..! ఇదంతా "టౌన్‌ప్లానింగ్ అధికారులకు- అక్రమార్కులకు" నడుమ అంతర్గత ఒప్పందంలో భాగమేనట..? "వన్‌షాట్ 'టు' బర్డ్స్" కథకు అద్దం పడుతున్న యంత్రాంగం.. పత్రికలకు, ఫిర్యాదు దారుల తోపాటు, పై అధికారులకు నివేదిక సమర్పించడానికి ఈమాత్రం ఫోటోషూట్ కూల్చివేతలు సరిపోతాయట..? ఈ మొక్కుబడి చర్యలతో..! అందరికి సమాధానం చెప్పినట్టు ఉంటుంది..! ఒప్పందం ప్రకారం అక్రమ నిర్మాణ దారులకు సహకరించినట్టు ఉంటుంది..!దుండిగల్ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల "టక్కుటమారాల చర్యలు" ప్రజలని మభ్యపెట్టే కూల్చివేతలు చేపట్టడం, ఇక్కడ కొత్తేమి కాదని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..

దుండిగల్, పెన్ పవర్, నవంబర్ 6:



-2 లో

మల్లంపేట్‌లో టిపిఎస్ సంజునా ఆధ్వర్యంలో కూల్చివేతలు..

### జూబ్లీహిల్స్‌లో మజ్లిస్‌తో కలిసి కాంగ్రెస్ అల్లర్లు సృష్టించి రిగ్గింగ్‌కు
## పాల్పడవచ్చు.. బలగాలని దించండి
### ఈసీకి బీఆర్ఎస్ ఫిర్యాదు

- రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉన్నందున కేంద్ర బలగాలను దించాలని విజ్ఞప్తి
- హోంమంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రి వద్ద ఉందని ఫిర్యాదులో పేర్కొన్న బీఆర్ఎస్
- పోలీసులు పారదర్శకంగా వ్యవహరిస్తారనే నమ్మకం లేదని వెల్లడి

-3 లో




### చారిత్రక కట్టడాల దగ్గర మ్యాప్ ను అందించండి..
## ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం




హైదరాబాద్ పెన్ పవర్: పాతబస్తీలో మెట్రో నిర్మాణ విషయంలో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై (నవంబర్ 6) హైకోర్టు విచారణ చేపట్టింది. మెట్రో నిర్మాణాల వల్ల చారిత్రక కట్టడాలు దెబ్బతింటున్నాయని, పురావస్తు అనుమతి కూడా తీసుకోలేదని ఏపీడబ్ల్యూఎఫ్ పిటిషన్ దాఖలు చేసింది. చారిత్రక కట్టడాల సమీపంలో ఎలాంటి పనులు చేపట్టొద్దని నిబంధనలున్నాయని పిటిషనర్ తరఫు

-3 లో

# టిపిఎస్ "డైరెక్షన్"లో..! "మొక్కుబడి" కూల్చివేతలు..!



మల్లంపేట్ గ్రీన్‌పార్క్ అసోసియేట్ వెంచర్‌లో, 'ఓసి' జారీతో అదనపు అంతస్తు నిర్మాణం..




గాగిల్లాపూర్ డ్రీమ్‌వన్‌లో శివారెడ్డి హాస్టల్‌ల అక్రమ నిర్మాణం..


పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
PEN POWER DIGITAL
For the truths that never sleep
పెన్ పవర్ తెలంగాణ రౌండప్
సోమవారం 13 అక్టోబర్ 2025 పేజీలు 8
బిల్డర్‌లతో ఒప్పందం..?
చైన్‌మెన్‌లతో సెటిల్మెంట్‌లు..?
Hyderabad, Telangana, India
54, Gagillapur, Hyderabad, Telangana 500043, India
Lat 17.608145° Long 78.392603°
11/10/2025 03:40 PM GMT +05:30


పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
PEN POWER DIGITAL
For the truths that never sleep
పెన్ పవర్ తెలంగాణ రౌండప్
మంగళవారం 14 అక్టోబర్ 2025 పేజీలు 8
ప్రత్యేక అధికారి ఆదేశించినా..!
మొక్కుబడి చర్యలేనా..?
•గతంలో మాదిరి గ్యాస్ కట్టర్‌లతో చర్యలేవి టిపిఎస్ సంజనా మేడమ్..
•గాగిల్లాపూర్ బీఆర్ఎస్ నేత పేకమేడపై చర్యలేవి కమిషనర్ సార్..?
Hyderabad, Telangana, India
54, Gagillapur, Hyderabad, Telangana 500043, India
Lat 17.608145° Long 78.392603°
11/10/2025 03:40 PM GMT +05:30

**ఏమన్న అంటే, అంటారు కానీ..! అక్రమ నిర్మాణాలకు సహకరించిన అధికారులనే..! మళ్ళీ కూల్చివేతలకు పురమాయిస్తే రిజల్ట్ ఇలాగే ఉంటుంది.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన టిజి-బిపాస్ చట్టం అబాసుపాలు అవుతుంది.. కొందరు అవినీతి అధికారులు ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసి, నిధులు సమకూర్చుకునే ఆయుధంగా వినియోగిస్తున్నారు.. దుండిగల్ మున్సిపాలిటీలో టిజి-బిపాస్ చట్టానికి సమాధి కట్టారు.. నిబంధనలకు తిలోదకాలు పలుకుతున్నారు.. కూల్చివేతల డ్రామాతో ప్రశ్నించే వారికి పులిస్టాప్ పెట్టొచ్చని భావించి, మొక్కుబడి చర్యలతో మమాః అనిపిస్తున్నారు.. పిల్లి పాలు త్రాగిన చందంగా దుండిగల్ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల చర్యలు హాస్యాస్పదం..**

- మొదటి పేజి తరువాయి

ఏదిఏమైనప్పటికీ దుండిగల్ మున్సిపాలిటీలో టౌన్‌ప్లానింగ్ అధికారులను ప్రశంసించకుండా ఉండలేము..! పారదర్శకతతో విధులు నిర్వర్తిస్తారో లేదో కానీ..! అక్రమార్కులతో కుదుర్చుకున్న ఒప్పందానికి మాత్రం కట్టుబడి ఉంటామని నిరూపిస్తున్నారు..! మొన్న గాగిల్లాపూర్



వెంటనే మళ్ళీ నిర్మించుకునే వెసులుబాటు కల్పిస్తూ మొక్కుబడి చర్యలు..

డ్రీమ్‌వన్‌లో శివారెడ్డి హాస్టల్‌లపై పాక్షిక చర్యలు.. నిన్న మల్లంపేట్ గ్రీన్‌పార్క్ అసోసియేట్ వెంచర్‌లో ఈ అక్రమ నిర్మాణాలపై మొక్కుబడి చర్యలతో తేటతెల్లం చేస్తోంది.. ప్రతిచోటా కూల్చివేతలు, అక్రమ నిర్మాణం పూర్తయ్యాకే, చర్యలకు వెళ్ళడం అధికారులు పన్నిన పథకంలో భాగమే..? అదికూడా పై అధికారుల నుండి బాగా ఒత్తిడి పెరిగితే తప్ప, కూల్చివేతలకు వెళ్ళే అవకాశం ఉండదు..! అదికూడా మొక్కుబడి చర్యల తోనే మమా అనిపించి వెనుదిరగటం సర్వ సాధారణంగా జరిగే ప్రక్రియ.. మేడ్చల్ జిల్లా



అక్టోబర్ 13న గాగిల్లాపూర్ డ్రీమ్‌వన్‌లో శివారెడ్డి అక్రమ కట్టడంలో మొక్కుబడి చర్యలు..

లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ జోక్యం కూడా పెద్దగా ఉండదు..! దుండిగల్ మున్సిపల్ కమిషనర్ చెప్పినా, టౌన్‌ప్లానింగ్ అధికారులు పెడచెవిన పెడతారని సమాచారం.. దాదాపు 10 అక్రమ నిర్మాణాలపై కమిషనర్ చర్యలకు ఆదేశిస్తే..! ఒక నిర్మాణాన్ని పాక్షికంగా కూల్చేసి ఇలా వదిలేస్తారని ఆరోపణలు ఉన్నాయి.. వారం తిరగక ముందే, కూల్చిన కట్టడాన్ని మళ్ళీ గుర్తు పట్టలేనంతగా నిర్మిస్తారు.. ఎందుకు తొందర అక్కడ గాగిల్లాపూర్.. ఇక్కడ మల్లంపేట్‌లో కూల్చేసిన కట్టడాలు ఓ 20 రోజుల తర్వాత చూడండి దుండిగల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల కూల్చివేతల డ్రామా బట్టబయలు అవుతుందో లేదో చూడండి..

# జీడిమెట్ల ఇన్‌స్పెకర్ మల్లేష్‌కు.. సామాజిక వేత్త రవిందర్ సన్మానం..

- 400 మందితో రక్తదాన శిబిరం నిర్వహించి విశేష ఆదరణ పొందిన సిఐ మల్లేష్..
- మర్యాదపూర్వకంగా కలిసిన పర్యావరణ ప్రేమికుడు రవీందర్ ముదిరాజ్..
- ఆప్యాయంగా పలకరించే సిఐ మల్లేష్ సానుకూలంగా సమస్యల పరిష్కారం..
- ఈతను పాత్యాంశంగా చేర్చే అంశాన్ని, ఇన్‌స్పెక్టర్ దృష్టికి రవిందర్ ముదిరాజ్..

**జీడిమెట్ల, పెన్ పవర్, నవంబర్ 6:**సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెకర్ మల్లేష్‌ను, పర్యావరణ పరిరక్షణ ప్రేమికుడు, సామాజిక వేత్త కోలా రవీందర్ ముదిరాజ్ ఘనంగా సన్మానించారు.. మాధవసేవయే మానవసేవ" అనే ఆధ్యాత్మిక భావనను కార్యరూపంలో చూపిస్తూ, జీడిమెట్ల సీఐ మల్లేష్ అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని రవిందర్ ముదిరాజ్ కొనియాడారు.. తెలుగు రాష్ట్రాల పోలీస్ చరిత్రలో మొదటిసారిగా ఒకేసారి 400 మందితో రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించి, విశేష గుర్తింపు పొందారు.. ప్రజల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించడం, పోలీస్ స్టేషన్‌కి వచ్చే వారిని ఆత్మీయంగా పలకరించడం, తల్లి పిల్లలు వచ్చినప్పుడు పిల్లల కోసం ప్రత్యేక గది ఏర్పాటు చేయడం వంటి హృదయానికి హత్తుకునే చర్యలతో ఇన్‌స్పెక్టర్ మల్లేష్‌కి ప్రత్యేకతగా నిలిచాయి.. సాధారణ కుటుంబంలో పుట్టి, తల్లిదండ్రుల ప్రేరణతో ఉన్నత స్థానానికి చేరుకున్నానని మల్లేష్ ఈ సందర్భంగా తెలిపారు.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ, ఉమ్మడి నిజామాబాద్, ప్రస్తుత కామారెడ్డి జిల్లా, బిక్కనూర్ మండలానికి చెందిన విద్యార్థులను విమానంలో బెంగళూరుకు తీసుకెళ్లి, విద్యాసంస్థలు, చారిత్రక ప్రదేశాలను పరిచయం చేశారు..అలాగే పాఠశాలల్లో నాణ్యత లేని ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించేందుకు, చెత్తను రోడ్లపై వేయొద్దని, పిల్లలకు అవగాహన కల్పించడం వంటి పర్యావరణ రక్షణ కార్యక్రమాల్లోనూ సిఐ చురుకుగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంలో సీఐ మల్లేష్ "పర్యావరణ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, చిన్నచిన్న మార్పులే పెద్ద ఫలితాలు ఇస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎం రాజు, కనకాచారి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ మల్లేష్‌ను శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసిన రవిందర్..

### జూబ్లీహిల్స్‌లో మజ్లిస్‌తో కలిసి కాంగ్రెస్ అల్లర్లు సృష్టించి రిగ్గింగ్‌కు

## పాల్పడవచ్చు.. బలగాలని దించండి

# ఈసీకి బీఆర్ఎస్ ఫిర్యాదు

కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు కలిసి అల్లర్లు సృష్టించి రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉన్నందున కేంద్ర బలగాలను దించాలని బీఆర్ఎస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఢిల్లీలోని సీఈసీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీలు ఫిర్యాదు చేశారు. తెలంగాణలో హెూంమంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నందున, పోలీసులు ఎన్నికలలో పారదర్శకంగా వ్యవహరిస్తారనే నమ్మకం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని కూడా సీఈసీకి ఫిర్యాదు చేసింది. పోలింగ్ రోజున మజ్లిస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు అధికార పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కోసం ఓట్ల రింగ్గింగ్, దొంగ ఓట్లకు పాల్పడే అవకాశం ఉందని ఫిర్యాదులో ఆందోళన వ్యక్తం చేసింది. పోలింగ్ కేంద్రాల్లో రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, తక్షణమే కేంద్ర బలగాలను నియమించాలని కోరింది.

**రేవంత్ రెడ్డిపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు**

ఎన్నికల ప్రచారం సమయంలో ముస్లింలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద బీఆర్ఎస్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేసింది. శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, షకీల్, పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆయనను కలిశారు. తక్షణమే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### చారిత్రక కట్టడాల దగ్గర మ్యాప్ ను అందించండి..

# ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

- మొదటి పేజి తరువాయి

న్యాయవాది వాదించారు. ప్రభుత్వం తరపున ఏఏజీ ఇమ్రాన్ ఖాన్ వాదనలు వినిపించారు. పాతబస్తీ అభివృద్ధికి మెట్రో ఎంతో కీలకమని కోర్టుకు వివరించారు.మెట్రో రెండో దశ డిజైన్, నిర్మాణ పనుల గురించి ప్రధాన న్యాయమూర్తి ఏఏజీని ప్రశ్నించారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు సెకండ్ఫేజ్ మెట్రో పనులు చేపట్టినట్లు ఏఏజీ వివరించారు. అభివృద్ధి పనులను అడ్డుకోవడానికే పిటిషన్ దాఖలు చేశారన్నారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం.. నిర్మాణ పనులకు సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని కోరింది. నిర్దేశిత చారిత్రక కట్టడాల వద్ద మెట్రో నిర్మాణానికి సంబంధించిన మ్యాప్ను సమర్పించాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను నవంబర్ 18కి వాయిదా వేసింది.

# బీఆర్ఎస్‌కు ఓటేస్తే వృథా..
# కాంగ్రెస్ గెలిస్తే ఢిల్లీలో పోరాడుతం

- మొదటి పేజి తరువాయి

సమ్మేళనం కార్యక్రమం నిర్వహించింది. మంత్రి ఉత్తమ్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్?కు ఓటేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో బీజేపీని ఓడించాలంటే కాంగ్రెస్ వల్లే సాధ్యమన్నారు. బీజేపీ మైనార్టీలకు వ్యతిరేకమని..సామాజిక న్యాయం, అన్ని కులాలు ఒకటే అనేది కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం అని పేర్కొన్నారు. బీజేపీ రాజకీయ లబ్ధి కోసం ముస్లింలను విస్మరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అలుపెరుగని పోరాటం చేస్తున్నారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు శాంతియుతంగా బతకాలని కాంగ్రెస్ ఆకాంక్షిస్తుందన్నారు. కొల్లూరు ఫేజ్-2లోని ప్రతీ సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని తెలిపారు. దేశంలోని 29 రాష్ట్రాల్లో సన్నబియ్యం ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.

# కర్నాటక హైకోర్టులో సిద్ధరామయ్య సర్కారుకు మరోసారి ఎదురుదెబ్బ

బెంగళూర్ నవంబర్ 6
కర్నాటక హైకోర్టులో సిద్ధరామయ్య సర్కారుకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ప్రభుత్వ సంస్థల్లో ప్రైవేట్ సంస్థల కార్యాకలాపాలను పరిమితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై గతంలో హైకోర్టు ధార్వాడ్ సింగిల్ జడ్జి బెంచ్ స్టే ఇచ్చింది. సింగిల్ జడ్జి నిర్ణయాన్ని ప్రభుత్వం సవాల్ చేసింది. స్టే విషయంలో అదే బెంచ్‌కు వెళ్లాలని న్యాయమూర్తులు ఎస్‌జీ పండిట్, గీతా కేబీలతో కూడిన డివిజన్ బెంచ్ ప్రభుత్వానికి సూచించింది. అయితే, సిద్ధరామయ్య ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ ప్రాంగణాల్లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని.. నిర్వహించే ముందు ప్రైవేటు సంస్థలు పరిపాలనా అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసింది.నిబంధనలకు విరుద్ధంగా ఏదైనా కార్యక్రమం, ఊరేగింపు భారత జాతీయ చట్టం నిబంధనల ప్రకారం చట్టవిరుద్ధమని పేర్కొంది. ఈ ఉత్తర్వులు ఆర్ఎస్ఎస్ లక్ష్యంగా చేసుకున్నట్లుగా ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వం ఉత్తర్వుల్లో ఆర్ఎస్ఎస్ పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ.. ఉత్తర్వుల్లోని నిబంధనలు ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలు, మార్చ్‌లపై ప్రభావం చూపే ఉద్దేశంతో ఉన్నాయని విమర్శలు వచ్చాయి. ఈ ఉత్తర్వులను పునస్చైతన్య సేవా సమస్త అనే సంస్థ ధార్వాడ్ హైకోర్టు బెంచ్‌లో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌ను విచారించిన సింగిల్ బెంచ్ జడ్జి ప్రభుత్వ ఉత్తర్వులపై మధ్యంతర స్టే ఇచ్చింది. అయితే, ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌పై విచారణ సందర్భంగా.. ప్రజలంతా కలిసి కవాతు చేయాలనుకుంటే.. దాన్ని ఆపొచ్చా? అంటూ బెంచ్ ప్రశ్నించింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై దిసభ్య ధర్మాసనం అప్పీల్ దాఖలు చేసేందుకు సింగిల్ జడ్జి న్యాయమూర్తిని ఆశ్రయించాలని సూచించింది.ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ శశి కిరణ్ శెట్టి వాదనలు వినిపిస్తూ.. ఈ ఉత్తర్వు ర్యాలీలు, ఊరేగింపులు వంటి వ్యవస్థీకృత కార్యక్రమాలకు వర్తిస్తుందని, అనధికారిక సమావేశాలకు కాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికే నిరసనలను ఫ్రీడమ్ పార్క్‌కు, క్రీడా కార్యక్రమాలను కంఠీరవ స్టేడియానికి పరిమితం చేసిందని పేర్కొన్నారు. పునశ్చేతన సేవా సంస్థ, వీ కేర్ ఫౌండేషన్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది అశోక్ హర్నహళ్లి వాదనలు వినిపిస్తూ.. క్రికెట్ ఆడే జట్టు సైతం ప్రతిరోజూ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇరువర్గాల వాదనలు విన్ని సింగిల్ ధర్మాసనం ప్రభుత్వం అప్పీల్‌ను తోసిపుచ్చింది. ఈ అంశంపై మరోసారి ఈ నెల 17న ధార్వాడ్ బెంచ్ విచారణ జరుపనున్నది.

# ఎపిని గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు ముమ్మరం

అమరావతి,6 నవంబరు:
ఆంధ్రప్రదేశ్ రాష్టాన్ని గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు శరవేగంగా ప్రయత్నాలు జరుగుతున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చెప్పారు.ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వయిజరీ బోర్డు మొదటి సమావేశం గురువారం ఎపి సచివాలయంలో జరిగింది.ఈసమావేశంలో ఎపిలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అందుకు సంబంధించి చేపట్టిన ప్రాజెక్టులు తదితర అంశాలపై ఈఅడ్వయిజరీ కమిటీ చర్చించింది.ముఖ్యంగా 2030 నాటికి ఎపిని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో భారతదేశంలో అగ్రగామిని చేయాలనే లక్ష్యంతో ఎపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ ను ప్రకటించడం తోపాటు ప్రత్యేకంగా ఒక అడ్వయిజరీ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది.2027 నాటికి 2 గిగావాట్ ఎలెక్ట్రోలైజర్ తయారీ సామర్థ్యం ఏర్పర్చడం,2029 నాటికి సుమారు 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల (%వీమీూా%) గీన్ హైడ్రోజన్” ఉత్పత్తి లక్ష్యంతో పనిచేయడం జరుగుతోంది.ఈసందర్భంగా నీతి ఆయోగ్ సభ్యులు మరియు ఎపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వయిజరీ బోర్డు చైర్మన్ డా.వికె సరస్వత్ మాట్లాడుతూ ఎపి బయోమాస్ విషయంలో దేశంలో మొదటి స్థానంలో ఉందని అన్నారు.గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి బయోమాస్ ఎంతో ఉపయోగపడుతుందని తద్వారా రైతుల ఆదాయం పెరగడం తోపాటు ఉపాది అవకాశాలు కూడా మరింత పెరుగుతాయని పేర్కొన్నారు.గ్రీన్ హైడ్రోజన్ ను స్థానికంగా గల స్టీల్ ప్లాంట్లు,ఎరువుల తయారీ పరిశ్రమలు,ఓడరేవులు పెద్దఎత్తున




వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.గ్రీన్ హైడ్రోజన్ వినియోగించే పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం కూడా నేషనల్ హైడ్రోజన్ మిషన్ కింద తగిన ప్రోత్సాహకాలను అందించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు.
సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు ఎపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వయిజరీ బోర్డు కో చైర్మన్ కె.విజయానంద్ మాట్లాడుతూ ఎపిని గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ ను చేయడం జరిగిందని తెలిపారు.ఎపిలో సోలార్,విండ్,పంప్డ్ ఎనర్జీ స్టోరేజికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని వివరించారు.అదే విధంగా 974 కి.మీల సుదూర సముద్రతీరాన్ని కలిగి ఉండడం కూడా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఒక మంచి అవకాశంగా పేర్కొన్నారు.ఇప్పటికే కర్నూల్ లో ఒక గిగావాట్ సామర్థ్యంతో కూడిన పంప్డ్ స్టోరేజి ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (%చీ+జూ%) ద్వారా విశాఖపట్నం సమీపంలోని “పూడిమడక” వద్ద హైడ్రోజన్ హబ్ రూపొందించ బడుతోంది.రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడితో 20 %+ఔ% రీన్యువబుల్ ఎనర్జీ సామర్థ్యంతో రోజుకు సుమారు 1,500 టన్నుల “గీన్ హైడ్రోజన్” ఉత్పత్తికి కృషి జరుగుతోందని పేర్కొన్నారు.గ్రీన్ హైడ్రోజన్”ను దేశీయంగా ఉత్పత్తి చేయడం ద్వారా విదేశీ దిగుమతులు తగ్గి స్థానిక వినియోగం గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.అదే విధంగా రీన్యువబుల్ ఎనర్జీ వనరులు అధికంగా ఉన్న రాష్ట్రంగా ఎపికి మరింత గుర్తింపు వస్తుందని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు.
ఎపి గ్రీన్ కో ఎయం డా.రామ్ కుమార్ మాట్లాడుతూ కాకినాడలోని ఎన్ఎఫ్సిఎల్ ఎరువుల కర్మాగారాన్ని 1 మిలియన్ టన్నుల అమోనియా ప్లాంట్ గా కన్వర్ట్ చేయడం జరిగిందని తెలిపారు.అదే విధంగా కాకినాడ కేంద్రంగా గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు.ఈనెల 14,15 తేదీల్లో విశాఖలో జరిగే సిఐఐ సదస్సులో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించి కొన్ని ఎంఓయులు జరగనున్నట్టు చెప్పారు.
అంతకు ముందు ఎపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ దాని రోడ్ మ్యాప్(2025-29) గురించి మెంబర్ సెక్రటరీ ప్రొ.డి.నారాయణ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గ్రీన్ హైడ్రోజన్ ఇంధన ఉత్పత్తికి గల అవకాశాలు తదితర అంశాలను వివరించారు.
ఈసమావేశంలో అడ్వయిజరీ బోర్డు సభ్యులు డా.ఆర్కె మల్హోత్ర,డా.ఆశిస్ లెలే,సుజిత్ పిలై,జెకె శ్రీవాస్తవ తదితరులు హైడ్రోజన్ ఇంధన ఉత్పత్తికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.ఇంకా ఈసమావేశంలో న్యూ రెన్యువల్ ఎనర్జీ డెవల్ప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఎపి(నెరెడ్ క్యాప్)విసి అండ్ ఎండి డా.కమలాకర్ బాబు,రాష్ట్ర ఐఅండ్ఐ తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ తుపాకీ పట్టిన ఐపిఎస్ ఆఫీసర్ వీసీ సజ్జనార్



**హైదరాబాద్ పెన్ పవర్:**ఎన్‌కౌంటర్ స్పెషలిస్టుగా పేరొందిన ఐపిఎస్ ఆఫీసర్ వీసీ సజ్జనార్ మళ్లీ తుపాకీ పట్టారు. ఇవాళ ఉదయం హైదరాబాద్ శివార్లలోని తెలంగాణ పోలీసు అకాడమీకి సీపీ సజ్ నార్ వెళ్లారు. హైదరాబాద్ సిటీ పోలీసు బృందంతో కలిసి ఆయన పిస్టల్‌తో షూటింగ్ ప్రాక్టీస్ చేశారు. షూటింగ్ రేంజ్‌కు వెళ్లడం, లక్ష్యం గురి తప్పకుండా కొట్టడం ఎప్పుడూ గొప్ప అనుభూతిని ఇస్తుందని, బుల్స్ ఐకి గురిపెట్టి కొట్టడం థ్రిల్లింగ్‌గా కూడా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను సీపీ సజ్జనార్ స్వయంగా తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు.వీసీ సజ్జనార్ హైదరాబాద్ సీపీ ఈ ఏడాది అక్టోబర్ 30వ తేదీన బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. అంతకుముందు దాదాపు నాలుగేండ్లు టీజీఎస్ ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు స్వీకరించే కంటే ముందు సజ్జనార్ సైబరాబాద్ సీపీగా విధులు నిర్వర్తించారు.

## చేవెళ్ల రోడ్డు బాగు చేయాలని ధర్నా.. 25 మందిపై పోలీసులు కేసు

**హైదరాబాద్ పెన్ పవర్:**చేవెళ్ల రోడ్డు బాగు చేయాలని ధర్నా చేసిన 25 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రజారవాణాకు ఇబ్బంది కలిగించారని, అనుమతి లేకుండా ధర్నా చేశారని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల తీరుపై బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం మీర్జగూడ వద్ద ఆర్టీసీ బస్సు%-%లారీ ఢీకొని 19 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 25 మంది తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. ఈ రోడ్డుపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు బాగు చేయాలని ధర్నా చేసిన స్థానికులపై కేసు నమోదు చేయడంపై రేవంత్ సర్కార్‌పై చేవెళ్ల ప్రజలు నిప్పులు చెరుగుతున్నారు.మీర్జాగూడ గేట్ వద్ద జరిగిన బస్సు ప్రమాదాన్ని రాష్ట్ర హెచ్ఆర్సీ సుమోటోగా స్వీకరించింది. ఈ ప్రమాద ఘటనపై డిసెంబర్ 15వ తేదీ లోపు నివేదిక సమర్పించాలని మానవ హక్కుల కమిషన్ ఆదేశించింది. రవాణా శాఖ, హోం శాఖ, భూగర్భ గనుల శాఖల ముఖ్య కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసింది. జాతీయ రహదారుల ప్రాంతీయ అధికారిని, రంగారెడ్డి కలెక్టర్, ఆర్టీసీ ఎండీని నివేదిక

# కలత్తూరులో జల ప్రళయం..

## కె.వి పురం మండలంలోని రాయల చెరువుకు గండి..

**హైదరాబాద్ పెన్ పవర్:** కె.వి పురం మండలం కలత్తూరు గ్రామంలో ఉదయం 7 గంటలకు భారీ జలప్రళయం చోటుచేసుకుంది.కలత్తూరు గ్రామం హరిజనవాడ పూర్తిగ నీట మునిగి భారీ మొత్తంలో ఆస్తి నష్టం జీవ నష్టం నెలకొంది. ప్రజలు అప్రమత్తం కావడంతో ఎలాంటి ప్రాణ నష్టం కలగలేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తిరుపతి జిల్లాకే.వి.బి పురం మండలంలోని ఓలూరు గ్రామం రాయల చెరువుకు గురువారం ఉదయం ఏడు గంటలకు గండిపడటంతో నీటి ప్రవాహం లోతట్టు ప్రాంతాలలోని గ్రామాలపై ప్రవహించింది. ఈ ప్రవాహం సుమారు 15 అడుగుల ఎత్తున ప్రవహించింది.  కలత్తూరు గ్రామంలోని హరిజనవాడ నీట మునిగింది.ఈ ప్రవాహ ఎద్దడితో భారీ ఆస్తినష్టం,జీవనస్టం ఏర్పడింది. ప్రవాహ వేగానికి హరిజనవాడలోని ఇళ్ళలోని సామాన్లు,అలాగే ద్విచక్ర వాహనాలు,వారి జీవాధారమైన ఆవులు పశువులు కొట్టుకుపోయాయి. రాయల చెరువు గండిపడటం స్థానికులకు ముందస్తుగా తెలియడంతో అప్రమత్తం కావడంతో ఎలాంటి మానవ ప్రాణ నష్టం వాటిల్ల లేదు.ఈ ప్రళయం ఉదయం7 నుంచి 10 వరకు సుమారు మూడు గంటల పాటు కొనసాగింది.

# లారీని ఢీకొన్న బైక్.. ఇద్దరు యువకులు దుర్మరణం

**హైదరాబాద్ పెన్ పవర్:**బాపట్ల జిల్లా కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పట్టణంలోని గడియార స్తంభం సెంటర్ లో వేగంగా వెళ్తున్న బైక్.. లారీని ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. మృతుల్లో ఒకరు గుంటూరు జిల్లా కొరిటపాడుకు చెందిన 21 ఏళ్ల షేక్ రిజ్వాన్ కాగా, మరొకరు 21 ఏళ్ల చింతల నానిగా గుర్తించారు. తొలుత ఇద్దరు యువకులు తెల్లవారుజామున సూర్యలంక సముద్ర తీరం వద్ద సూర్యోదయం వీక్షిద్దామని వెళ్లిన యువకులు బీచ్ మూసి వేయడంతో తిరిగి వెళు తుండగా లారీని ఢీకొని మృతి చెందారు.

ప్రమాద ఘటనకు సంబంధించిన దృశ్యాలు స్థానిక సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో దొంగలు..

### ఫర్నిచర్ ధ్వంసం, కీలక రికార్డులు చోరీ

**యదాద్రి భువనగిరి నవంబర్ 6:పెన్ పవర్:** ఫర్నిచర్ ధ్వంసం, కీలక రికార్డులు చోరీ ఇంటి దొంగల పనేనని అనుమానం సంఘటనా స్థలాన్ని పరిశీలించిన క్లూస్ టీమ్ యాదిగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో దొంగలు పడ్డారు. రాత్రి కార్యాలయంలోని అన్ని రూముల డోర్ల తాళాలు విరగ్గొట్టి చోరికి పాల్పడ్డారు. కార్యాలయానికి సంబంధించి పలు కీలక రికార్డులు చోరీకి గురైనట్టు సమాచారం. ఘటనా స్థలాన్ని క్లూస్ టీమ్ పరిశీలించి పలు ఆధారాలు సేకరించింది. సిసి కెమెరాలు పరిశీలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఇది ఇంటి దొంగల పనేనని ప్రజలంతా గుసగుసలాడుతున్నారు. పూర్తి వివరాలు వెల్లడిస్తామని మున్సిపల్ కమిషనర్ లింగస్వామి తెలిపారు. నిందితులు ఎవరైనా సరే విడిచిపెట్టమని పోలీసులు స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసే పార్టీ

**హైదరాబాద్ పెన్ పవర్:**

కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసే పార్టీ. ఓట్ల కోసం, సీట్ల కోసం, వాళ్లు ఎంత దిగజారడానికైనా సిద్ధమేనని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ విమర్శించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ తో కలిసి మాట్లాడారు. ప్రజలను ఆకట్టుకునేందుకు ఆకాశాన్నే చేతిలో పెడతామని చెబుతారు, కానీ వాస్తవంలో మాట నిలబెట్టుకోరు. హామీలు ఇవ్వడమే వాళ్ల లక్ష్యం %–% కాని అమలు మాత్రం శూన్యమన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో 'డిక్లరేషన్ల' పేరుతో వివిధ వర్గాల ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా మోసం చేశారు.మహిళల కోసం మహిళా డిక్లరేషన్, దళితుల కోసం దళిత డిక్లరేషన్, రైతుల కోసం కిసాన్ డిక్లరేషన్, యువత కోసం యువ డిక్లరేషన్ అంటూ%ొ% ప్రతి వర్గానికి అనేక హామీల వర్షం కురిపించారు. కానీ ఇప్పుడు ఆ డిక్లరేషన్లు అన్నీ ఎక్కడున్నాయి?మాయమైపోయాయి%ొ% మసకబారిపోయాయి%ొ% ప్రజలకు చేసిన వాగ్దానాలు బుట్టదాఖలయ్యాయి.ఓట్లు, సీట్లు దక్కించుకున్న తర్వాత కాంగ్రెస్ పార్టీకి ఆ హామీల విలువ మరిచిపోయింది. ఇదే వాళ్ల నిజ స్వరూపమనిం దుయ్యబట్టారు.

మాటలు గొప్పగా, పనులు సున్నా!

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఈరోజు గుర్తు చేసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు.దళితులకు సంబంధించిన హామీలు... ప్రతి కుటుంబానికి రూ. 12 లక్షల ఆర్థిక సహాయం ఇస్తామని చెప్పారు. విద్యార్థులు 10వ తరగతి పాస్ అయితే రూ.10,000, డిగ్రీ పూర్తయితే రూ.50,000, ఆపై ఉన్నత విద్య కోసం రూ.1 లక్షతో పాటు ప్రాజెక్ట్ లు, పరిశోధనల నిమిత్తం మరో రూ.5 లక్షలు ఇస్తామని మాటలు చెప్పారు.. ప్రకటనలు గుప్పించారు. కానీ ఈ హామీలలో ఒక్కటీ నెరవేరలేదు.

కాగితం మీద మాత్రమే ఉన్న 'దళిత డిక్లరేషన్' %–% ప్రజల జీవితాల్లో మాత్రం శూన్యం!

ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అదే పాత నాటకం మొదలుపెట్టింది.రెండేళ్ల క్రితం ఇచ్చిన హామీలు అమలు చేయకపోయినా, మళ్లీ అదే వాగ్దానాలతో పేద ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు.ఇంతలోనే కాంగ్రెస్ మంత్రుల మాటలే వాళ్ల మోసాన్ని బయటపెడుతున్నాయి. మొన్ననే మంత్రి పొన్నం ప్రభాకర్  తమ అసలు స్వరూపాన్ని బయటపెట్టారు. నూతన పెళ్లి చేసుకున్న పేదింటి ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వలేం%ొ% మేము హామీ ఇచ్చేనాటికి తులం బంగారం ధర 50 వేలే... అంటూ చేతులెత్తేశారు.ప్రజలకు ఇచ్చిన మాటల విలువ బంగారం రేటుతో కొలుస్తారా? ఇంకా దామోదర్ రాజనర్సింహ కూడా పత్రిక ప్రకటనలో అంగీకరించారు ు "తొందరపడి హామీలు ఇచ్చామని.ఒక పార్టీ హామీలను తాము తప్పుగా ఇచ్చామని మంత్రులు స్వయంగా చెబుతున్నారు! ఇదే కాంగ్రెస్ పాలన, ఇదే వాళ్ల స్థాయి.ఇంకా మరోవైపు, బిల్లుల చెల్లింపుల పేరుతో మంత్రులు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకునే స్థాయికి దిగజారిపోయారు.ప్రభుత్వ అంతర్గత కలహాలతో చివరికి సీఎంఓకి పిలిపించి మాట్లాడించే పరిస్థితి వచ్చింది.తెలంగాణ ప్రజలందరూ గమనించాలి ు ఇది ప్రభుత్వం కాదు, ఇది కలహాల, కల్పిత హామీల, మోసాల ప్రభుత్వ.ప్రజలను మోసం చేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందో తెలంగాణ ప్రజలు ఒక్కసారి ఆలోచించాలి.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు ు "బీజేపీకి జూబ్లీహిల్స్‌లో పది వేల ఓట్లే వస్తాయి" అంటూ విమర్శలు చేస్తున్నారు.పొన్నం ప్రభాకర్.. మీరు చెప్పిన మాటకు కట్టుబడి ఉండండి. పది వేలకంటే ఎక్కువ ఓట్లు వస్తే,మీరు మీ మంత్రి పదవికి రాజీనామా చేస్తారా? ఆ మాటకు మీరు బహిరంగంగా సమాధానం చెప్పాలి.భారతీయ జనతా పార్టీని అవహేళన చేయడం అంటే, ప్రజల తీర్పును అవహేళన చేసినట్టే. ప్రజలే నిర్ణయిస్తారు ఎవరు గెలుస్తారో ు మీ అంచనాలు, మీ పంచాంగ జోష్యాలు కాదు! మీరు బీజేపీని తక్కువ చేసి మాట్లాడటానికి ముందు,మీ సొంత సర్వే రిపోర్టులు చూడండి.జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకత ఎంత ఉందో మీ నాయకులే చెబుతున్నారు.ఈ సారి జూబ్లీహిల్స్‌లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బ్రహ్మాండమైన విజయాన్ని సాధించబోతున్నారు. ఎందుకంటే ప్రజలు అన్నీ గమనించారు.. అంతకుముందు 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలన, గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలన %–% రెండూ అస్తవ్యస్తంగా ఒకే దారిలో నడుస్తున్నాయి.ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు చిలక జోష్యాలు, పంచాంగ అంచనాలు మానేయాలి. ప్రజలే తుది తీర్పు చెబుతారు.ఆ తీర్పు భారతీయ జనతా పార్టీ పక్షాన నిలుస్తుందన్నారు.

# మండల స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కల్లెడ విద్యార్థుల ప్రతిభ

**జగిత్యాల, పెన్ పవర్:**జగిత్యాల రూరల్ మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ పోటీలు గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్.కే.ఎన్.ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్లెడ కు చెందిన పలువురు విద్యార్థులు 17 సంవత్సరాల విభాగంలో తమ అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిలో కుమారి బండారి రేనుశ్రీ 100 మరియు 200 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించింది. బాలుర విభాగంలో కుంట వరుణ్ 1,500 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించాడు.



14 సంవత్సర విభాగంలో ఎం.డి సల్మాన్ 200 మరియు 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. స్వరూపరాణి తెలియజేశారు. వీరి ప్రతిభకు కృషిచేసిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లావుడ్యా హారిక కృషి ని కొనియాడారు.

ఈ విద్యార్థుల ప్రతిభను పాఠశాల ప్రధానోపాధ్యాయులుతో పాటు ఉపాధ్యాయబృందం,పేరెంట్స్ కమిటీ, విద్యార్థులు అభినందించారు.

# ప్రజల సమస్యలపై దృష్టి సాధించండి.



**హైదరాబాద్ పెన్ పవర్:**గ్రామాల్లో నెలకొన్న ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు సూచించారు. పుట్టపర్తి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల ఎంపీపీ రమణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడారు. గ్రామాల్లో ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లి ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించి వాటికి పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గంలో చాలామంది రైతులు పంటలు పండించి వాటికి మార్కెట్ సౌకర్యం లేక తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అలాంటి వారికి మార్కెటింగ్ ,వ్యవసాయ ,ఉద్యానవన ,పట్టు పరిశ్రమ ,వెటర్నరీ ,గ్రామీణ అభివృద్ధి వెలుగు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి ఫార్మర్ కమ్యూనిటీ గ్రూప్ ద్వారా పంట ఉత్పత్తులు అమ్మకాలు కొనసాగించే విధానానికి శ్రీకారం చుట్టాలని తెలిపారు. మండలంలో అన్ని పంచాయతీల్లో రైతులు పండించే పంటల వివరాలు సాగు విస్తీర్ణం ,పంట దిగుబడి వాటి వివరాలను రైతు కేంద్రాల్లో నమోదు చేయాలన్నారు. రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో పాటు మార్కెట్ సౌకర్యం కల్పిస్తే ఎంతో లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. రైతులు సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయాన్ని అలవర్చుకొని వాణిజ్య పంటలను సాగు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులు అధికారులు రైతులతో ప్రత్యేక గ్రూపును ఏర్పాటు చేసి ఇలాంటివి సోషల్ మీడియా ద్వారా పేద తన దృష్టికి తీసుకొస్తే వాటికి తగిన పరిష్కారాన్ని చూపించే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం రైతులకు ఎన్నో మంచి సంక్షేమ పథకాలను రాయితీలను అందిస్తోందని వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు అధికారులపై ఉందన్నారు. ముఖ్యంగా పట్టు పురుగుల పెంపకం పుట్టపర్తి నియోజకవర్గంలో తక్కువగా ఉందని వీటిని పెంచి రైతులకు ఆదాయాన్ని పెంపొందించేలా అధికారులు దృష్టి సాధించాలని కోరారు. పండ్ల తోటలో పెంపకంలో చీడపురుగులు నివారణ పండిన పంటకు గిట్టుబాటు ధర మార్కెట్ సౌకర్యం కల్పిస్తే ఈ ప్రాంత రైతులు ఎంతో లాభాన్ని పొందుతారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గ్రామైక్య సంఘాల ద్వారా రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు లేదా వివిధ వృత్తి నైపుణ్యాల ద్వారా జీవనాధాయాల పెంపు వంటి వాటిపై మార్కెటింగ్ చేపట్టి ఆదాయవరణలోనూ పెంపొందించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. గ్రామైక్య సంఘాల ద్వారా పంట ధాన్యం కొనుగోలు ,లేదా వివిధ వృత్తి నైపుణ్యాల ద్వారా తయారుచేసిన వస్తువులకు మార్కెటింగ్ చేసి పుట్టపర్తి నియోజకవర్గంలో ఒక బ్రాండ్ ను ఏర్పాటు చేసుకునే విధంగా దృష్టి పెడితే మంచిదని వెల్లడించారు. అదిశగా అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు ముందుకు పోవాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి మండల వైస్ ఎంపీపీలు మండల ప్రజా ప్రతినిధులు విజయ్ కుమార్ ,శ్రీరామ్ రెడ్డి ,పుల్లప్ప ,అధికారులు స్థానిక సర్పంచులు శ్రీనివాసులు, ఎంపీటీసీలు మధురిమ , పెద్దన్న ,గ్రామ కార్యదర్శులు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి మండలంలో ప్రతి ఇంటింటా స్వదేశీ ఉత్పత్తుల వాడకం ప్రచార కార్యక్రమం

**హైదరాబాద్ పెన్ పవర్:**

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటింటా ప్రతి ఇంట స్వదేశీ ఉత్పత్తులు వాడకం అనే ప్రచార కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి అగస్త్య శంకర్ గౌడ్ ,సీనియర్ నాయకుడు మల్లెల కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబ సభ్యులకు కరపత్రములు ఇచ్చి వారి ద్వారములకు స్టిక్కర్ అంటించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అగస్త్య శంకర్ గౌడ్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆత్మనిర్భర్ అభియాన్ కార్యక్రమం ద్వారా మన భారత దేశం లో మన భారతీయులు తయారు చేసిన , ఉత్పత్తులు,పండించిన పంటలను మన ఉత్పత్తి మన సంపద అనే నూతన ఒరవడి కి ప్రధాని నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టడం జరిగిందని అందులో భాగంగా నేడు కొత్తపల్లి మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి ప్రతిఒక్క కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.విదేశీ ఉత్పత్తుల వాడకం వలన మనదేశ సంపదను ఇతర దేశాలకు దారాదత్తం చెయ్యడంవలన విదేశీయులు సంపన్న దేశాలుగా ఎదిగి మనదేశ ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. అంతే కాకుండా విదేశీ ఉత్పత్తుల వాడకం వలన అనేక వ్యాధికారక రసాయన ప్రభావముల వలన మన దేశ ప్రజలు ఆరోగ్య ప్రయోజనాలు దెబ్బతినడంతో పాటు అనారోగ్య సమస్యలు వలన ప్రాణ హానితో పాటు ,ఆసుపత్రి పాలు అవ్వడం వలన మనదేశ ప్రజల ఆర్థిక పరిస్థితులు క్షీణించడం తో పాటు పేదరికం లోకి నెట్టబడుతున్నారు,కావున మన సంపద మనమే పొందాలనే సదుద్దేశ్యంతో ప్రధాని నరేంద్ర మోదీ ఆత్మనిర్భర్ అభియాన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కార్యదర్శి స్వాములు,మండల ఉపాధ్యక్షుడు రాజేష్,మరియు బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వానికి ప్రతీక సిద్దిపేట సిపి ఎస్. ఎం. విజయ్ కుమార్

**హైదరాబాద్ పెన్ పవర్:**:పోలీస్ కమిషనర్ కార్యాలయం అంటేనే సామాన్యులకు కాస్త బెరుకుగా ఉంటుంది. కానీ, సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. ఎం. విజయ్ కుమార్ ఆ అపోహలను తొలగిస్తున్నారు. తన కార్యాలయానికి వచ్చిన ఒక సామాన్య పెద్దమనిషి పట్ల ఆయన చూపిన ఆదరణ ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది.తమ గోడు వెళ్లబుచ్చుకోవడానికి వచ్చిన ఆ వృద్ధుడిని సిపి ఆప్యాయంగా పలకరించారు. ఆయనకు ఎదురుగా కుర్చీ వేసి కూర్చోబెట్టి, స్వయంగా టీ తెప్పించి ఇచ్చారు. ఆ తర్వాత,ఏంటి తాతా ఏం సమస్య వచ్చింది? అంటూ ఎంతో ఓపికగా ఆయన చెప్పినదంతా విన్నారు.

చట్టం దృష్టిలో పేద, మధ్యతరగతి, ధనిక అనే తారతమ్యాలు లేవని, అందరూ సమానమే అని స్పష్టం చేశారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, సామాన్య ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటిని తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఉన్నతాధికారి హోదాలో ఉండి కూడా, సామాన్యుడి స్థానంలో నిలబడి ఆలోచించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ చర్య, పోలీసు శాఖపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తుందని, పోలీసులు మన స్నేహితులే అన్న భావనను కలిగిస్తుంది.

## అతను పాకిస్థాన్ చరిత్రలోనే అత్యంత క్రూరమైన నియంత

**హైదరాబాద్ పెన్ పవర్:**బీపాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ పై ఆ దేశ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మునీర్.. పాకిస్థాన్ చరిత్రలోనే అత్యంత క్రూరమైన నియంత అని, మానసికంగా స్థిరత్వం లేని వ్యక్తి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. 2023 ఆగస్టు నుంచి అదియాలా జైలులో ఖైదీగా ఉన్న ఇమ్రాన్ ఎక్స్ వేదికగా ఈ ఆరోపణలు చేశారు.మునీర్ పాలనలో అణచివేత గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో ఉందని, అధికార దాహంతో కళ్లుమూసుకుపోయిన ఆయన దాని కోసం ఎంతకైనా తెగిస్తారని ఇమ్రాన్ ఖాన్ దుయ్యబట్టారు. నవంబర్ 26 మే 9న మురిద్కే ఘటనలను ప్రస్తావిస్తూ.. ఇవి అధికార దుర్వినియోగానికి స్పష్టమైన ఉదాహరణలని విమర్శించారు. పోలీసులు, భద్రతాసిబ్బంది తమ పార్టీ కార్యకర్తలను హత్య చేశారని ఆరోపించారు.నిరాయుధులైన పౌరులపై విచక్షణారహితంగా కాల్పులు జరపడం ఏ నాగరిక సమాజంలోనూ ఊహించలేమని ఖాన్ అన్నారు. మహిళలపై ఇంతటి క్రూరత్వం గతంలో ఎన్నడూ చూడలేదని పేర్కొన్నారు. తన భార్య బుష్రా బీబీని ఏకాంత నిర్బంధంలో ఉంచి అసీమ్ మునీర్ వేధిస్తున్నారని ఆరోపించారు. బానిసత్వంలో బతకడం కంటే మరణమే మేలని వ్యాఖ్యానించారు. అసిమ్ మునీర్ తనపై, తన భార్యపై అన్ని రకాల అన్యాయాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఏ రాజకీయ నాయకుడి కుటుంబం కూడా ఇంతటి క్రూరత్వాన్ని ఎదుర్కోలేదని ఇమ్రాన్ ఆవేదన వ్యక్తంచేశారు. ఆయన ఎన్ని చేసినా సరే తాను తలవంచను, లొంగిపోను అని మరోసారి స్పష్టం చేయాలనుకుంటున్నా అని తేల్చి చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వంతో సయోధ్యకు వెళ్లే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు. షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని కీలుబొమ్మ ప్రభుత్వంతోగానీ, సైనిక నాయకత్వంతోగానీ తమ పార్టీ చర్చలు జరపదని అన్నారు.

## ఆటో బోల్తా.. నలుగురికి గాయాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఏలూరు నగరంలోని సూర్య కన్వెన్షన్ హాల్ రోడ్లో గురువారం మధ్యాహ్నం ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు గాయాలపాలయ్యారు. స్థానికులు వెంటనే ఆటోను సరి చేసే ప్రయత్నం చేస్తున్నారు ఆటోలో ప్రయాణిస్తున్న వారు ఆటో ని నడుపుతున్న వారు కూడా మద్యం మత్తులో ఉండడం వల్ల ప్రమాదం జరిగిందని స్థానికులు తెలుపుతున్నారు. . కుడివైపున ఏలూరు కాలువ ఉంది. కానీఆటో ఎడమవైపు పడడంతో పెద్ద ప్రమాదమే తప్పింది

## పెద్ద కాపర్తిలో ఆర్డీవో విచారణ

**నల్గొండ పెన్ పవర్:**నల్లగొండ జిల్లా చిట్యాల మండలం, పెద్ద కాపర్తి శివారులో.. ప్రభుత్వ భూమి నుంచి ప్రైవేట్ వ్యక్తులకు దారి తీసుకోవడంపై ఆర్డీవో అశోక్ రెడ్డి విచారణ చేపట్టారు. సర్వే నెంబర్ 201 లో తిరుమలనాథస్వామి గుట్ట భూమిలో. ప్రైవేట్ వ్యక్తులు 40 ఫీట్ల వెడల్పుతో బాట వేయడంపై గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి ఫిర్యాదు చేశారు. దీంతో గ్రామస్తుల ఫిర్యాదుతో ఆర్డీవో అశోక్ రెడ్డి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. సర్వే నెంబర్ 201 ని పూర్తిగా సర్వే చేసి.. హద్దులు నాటిన తర్వాత దారి కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు ఆర్డీఓ అశోక్ రెడ్డి హామీనిచ్చారు..

## సీఎస్ ముందు యువకుడు ఆత్మహత్యాయత్నం

**జగిత్యాల: పెన్ పవర్:**మల్యాల పోలీస్ స్టేషన్ వద్ద యువకుడు అఖిల్ ఆత్మహత్యాయత్నం కలకలం రేపింది. నూకపల్లికి చెందిన అఖిల్ న్యాయం కోసం స్టేషన్ వద్ద ఒంటిపై పెట్రోల్ పోసుకున్నాడు. అంటించుకునే లోపే పోలీసులు పట్టుకుని ఆసుపత్రికి తరలించారు. ఇటీవల తల్లి ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకోలేదని అఖిల్ ఆవేదన వ్యక్తం చేసారు. యువకుడి ఆత్మహత్యాయత్నం తో మల్యాల పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. తల్లి మృతి పై దర్యాప్తు వేగవంతం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేసారు.

## ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్.. ముగ్గురు మావోలు మృతి



**రాయ్‌పూర్ నవంబర్ 6: పెన్ పవర్:**ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్‌లో తార్లగూడెం మండలంలో ఎన్‌కౌంటర్ జరిగింది. మరికెళ్ల అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగి ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోలు మృతి చెందారు. తార్లగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నారం-మరికెళ్ల అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారని సమాచారం రావడంతో భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. భద్రతా బలగాలు రాకను గమనించిన మావోయిస్టులు కాల్పులకు తెగపడ్డారు. భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మావోలు చనిపోయారు. బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో కూడా ముగ్గురు మావోయిస్టులు చనిపోయిన విషయం విధితమే.

## అట్టహాసంగా స్పోర్ట్స్ మీట్ ప్రారంభం జ్యోతి వెలిగించి ప్రారంభించిన: కలెక్టర్



**కరీంనగర్: పెన్ పవర్:**మానకొండూరు మండలం దేవంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో 11వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్-2025 అట్టహాసంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జ్యోతి వెలిగించి ఈ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. విద్యార్థుల ప్రతిభ పాటవాలను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. జూన్ 3 పరిధిలోని సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల పరిధిలోని 12 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లకు చెందిన బాలురు ఈ పోటీల్లో పాల్గొనున్నారు. 6, 7, 8 తేదీల్లో జరిగే ఈ స్పోర్ట్స్ మీట్లో వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, హై జంప్, లాంగ్ జంప్ వంటి క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ప్రిన్సిపాల్ జగన్నాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్:** తంగళ్ళపల్లి మండల పరిధిలో మొత్తం 11 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం.

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. తంగళ్ళపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో హౌసింగ్ శాఖ నిర్మించిన మోడల్ హౌస్, మండేపల్లి, చింతలపల్లి, రాళ్లపేటలో మొత్తం 11 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కాగా గృహ ప్రవేశాలు గురువారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, కే కే మహేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మిగతా లబ్ధిదారులు అందరూ ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని, త్వరితగతిన తమ సొంత ఇంటి కలను పూర్తి చేసుకోవాలని పిలుపు ఇచ్చారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులు అందుబాటులో ఉండి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా సహకరించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింగ్, హౌసింగ్ పీడీ శంకర్, మండల ప్రత్యేక అధికారి, డీపీఓ షర్ఫుద్దీన్, తహసిల్దార్ జయంత్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థికి గౌడ సంఘాల మద్దతు

**హైదరాబాద్ పెన్ పవర్:**జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని మధురా నగర్ లో గౌడ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు గౌడ సంఘాలు ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించాయి.

ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, సినీ నటుడు సుమన్ హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్,బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ,చిన్న శ్రీశైలం యాదవ్,ఇతర ముఖ్య నేతలు,గౌడ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేయాలని వారి సందేశాన్ని తెలియజేస్తున్నా ఇది నియోజకవర్గానికి ఉప ఎన్నిక. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీ గెలిపించారు. గౌడ్ లు , ముదిరాజ్, యాదవ్ నాయి బ్రాహ్మణ అన్ని బలహీన వర్గాలకు దేశంలోనే మొదటి సారి కుల సర్వే చేసి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చట్టం చేశాం. ఇక్కడ శాసన సభ ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంట్ లో అడ్డుకుంటున్నారు. ఉప ఎన్నికల్లో గెలిచి బలహీన వర్గాల ఐక్యత చూపెట్టాలి. నవీన్ యాదవ్ కు ప్రభుత్వం కేబినెట్ అండగా ఉంది. మనవాడు మన సమస్యలు తెలిసిన వాడు. రాజకీయంగా అందరి మద్దతు ఉంటేనే విజయం సాధిస్తాయని అన్నారు.

అందరం మనమే అభ్యర్థి అనుకోని పని చేయాలి. రేణుకా ఎల్లమ్మ తల్లి బిడ్డను సర్దార్ సర్వాయి పాపన్న బిడ్డను. ఆపదలో ఉన్నప్పుడు రాకపోతే బాధ్యత ఉన్నది. ఈ సంవత్సరం 40 లక్షల ఈత మొక్కలు నాటడం జరిగింది. నేను ఉండే క్వార్టర్స్ లో కూడా ఈత చెట్లు పెట్టించాను. హైదరాబాద్ ఇంచార్జి మంత్రి ఇక్కడ ఉన్న ఎమ్మెల్యేలు బలహీన వర్గాల వారే ఉన్నారు.. వాళ్లంతా నాపట్ల సానుకూలంగా బ్రదర్ లా ఫీల్ అవుతారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వర్గాలనే తేడాలు లేకుండా ఐక్యంగా ఎంపిలమంతా ఉద్యమించాం. సినీ నటుడు సుమన్ గల్లి గల్లి తిరుగుతున్నారు నవీన్ యాదవ్ గెలుపు కోసం పని చేస్తున్నారు. మనమంతా షాపులు , దుకాణాలు ,వ్యాపార సముదాయాలు ఎక్కడికెళ్లినా నవీన్ యాదవ్ గెలుస్తున్నారు అని ప్రచారం చేయాలి. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి ఛాంపియన్.. అలాంటి పార్టీ నవీన్ యాదవ్ కు అవకాశం ఇచ్చింది. అందరం ఐక్యంగా పని చేసి నవీన్ యాదవ్ ను గెలిపించుకోవాలని అన్నారు.

# జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య ..ముగ్గురి అరెస్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:**

నవంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్)బీ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో రోషన్ కుమార్ సింగ్(22)జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. ప్రధాన నిందితుడు రౌడీ షీటర్ బాలశౌర్ రెడ్డి(21)తోపాటు సహకరించిన ఇద్దరు నిందితులు సయ్యద్ మహ్మద్(28), రేవో ఆదిత్య(26)లను అరెస్టు చేశామని బాలానగర్ డిసిపి కోటి రెడ్డి తెలిపారు. దాడిలో తీవ్రంగా గాయపడి మరణించిన రోషన్ కుమార్ సింగ్(22) గతంలో పలు కేసుల్లో నిందుతుడుగా ఉన్నాడు. ఇతని పై బాలానగర్ పోలీస్ స్టేషన్ లో రౌడీ షీట్ ఉందని వివరించారు. నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన కత్తి, ఒక ద్వి చక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని పోలీసులు వెల్లడించారు. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాన్స్‌జెండర్‌ను అత్యాచారం చేసి డబ్బు చెల్లించే విషయంలో ఇద్దరు రౌడీ షీటర్ల మధ్య గొడవ జరడంతో ఒకరిని కత్తితో పొడిచి హత్య చేసిన విషయం తెలిసిందే.

# హవేలి ఘనపూర్ లో తుపాకీ కలకలం

**మెదక్: పెన్ పవర్:**హవేలి ఘనపూర్ లో తుపాకీ కలకలం రేపింది. ఒక భూమి విషయంలో హైదరాబాద్ కి చెందిన హరినాథ్, హవేలి ఘనపూర్ కి చెందిన ఎల్లం మధ్య గొడవ జరిగింది. కోర్టు పరిధిలో కేసు ఉండటంతో పంట కోయడానికి ఎల్లం కోర్టు నుంచి అనుమతి తెచ్చుకున్నాడు. ఇదే విషయంలో ఎల్లం, హరినాథ్ మధ్య గొడవ జరుగుతుండగా గన్ తో హరనాథ్ అనుచరులు బెదిరించారు. బాధితుడు గన్ లాక్కొని పోలీసులకు సమాచారం



ఇచ్చాడు.ప్రత్యర్థులు అక్కడి నుంచి పరార్ అయ్యారు. చివరకు అది డమ్మీ గన్ గా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఘటనపై సిఐ జార్జ్ మాట్లాడుతూ ఘటన స్థలంలో లభ్యమైన గన్ఒరిజినల్ కాదు డమ్మీ. ఒరిజినల్ గన్ లా ఉందని ఫ్లిప్ కార్ట్ లో తీసుకున్నారు. ఈ డమ్మీ గన్ నుంచి మంటలు వస్తాయి. భూ వివాదం కారణంగా ఈ ఘటన జరిగింది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య..

## మృతదేహాన్ని ఇంట్లోనే పాతి పెట్టి భర్త కనిపించడంలేదని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

హైదరాబాద్ పెన్ పవర్:
ప్రియుడితో కలిసి భర్తను చంపి అనంతరం మృతదేహాన్ని ఇంట్లోనే పాతి పెట్టింది. భర్త కనిపించడంలేదని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి పోలీసులకు దృశ్యం సినిమాను చూపించింది. 18 నెలల తరువాత నిందితులను పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లోని సరే?జ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... సమీర్ బిహారీ, రూబీ అనే దంపతులు ఫతేవాడిలో నివసిస్తున్నారు. గత నాలుగు సంవత్సరాల నుంచి ఇమ్రాన్ అనే వ్యక్తితో రూబీ వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. ఈ విషయం భర్తకు తెలియడంతో దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీంతో భర్తను చంపాలని ప్రియుడితో ప్లాన్ వేసింది. ప్లాన్‌లో భాగంగా భర్త ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఆమె ప్రియుడి, ఇద్దరు స్నేహితులతో కలిసి

అతడి గొంతుకోసి హత్య చేశారు. అనంతరం ఇంట్లోనే గోతి తొవ్వి మృతదేహాన్ని పూడ్చేశారు. అనంతరం మృతదేహం పూడ్చిన వద్ద సిమెంట్ వేశారు. తన భర్త కనిపించడంలేదని స్థానిక పోలీస్ స్టేషన్‌లో రూబీ ఫిర్యాదు చేసింది. ఫిర్యాదులో తన భర్త ముంబయికి వెళ్లాడని దృశ్యం సినిమా చూపించింది. పోలీసులు కేసు నమోదు చేసి వివిధ కోణాల్లో దర్యాప్తు జరిపారు. భర్త అదృశ్యమై 18 నెలల గడిచిన అతడి ఆచూకీ కనిపించడంతో పోలీసులు లోతుగా దర్యాప్తు ప్రారంభించారు. ఆమె ఇంటికి ఎవరు వచ్చి వెళ్తున్నారు అనే కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. ఇమ్రాన్ అనే వ్యక్తితో రూబీ ఇంటికి వస్తున్నాడని విచారణలో తేలడంతో అతడిని పోలీసులు అదుపులోకి తీసుకొని తనదైన శైలిలో ప్రశ్నించారు. తానే హత్య చేశానని ఒప్పుకోవడంతో ఇంటికెళ్లి అస్థిపంజరం బయటకు తీసి డిఎన్ఎ టెస్టుకు పంపించారు. మృతుడు సమీర్ అని తేలడంతో ప్రియుడి, ప్రియురాలు, మరో ఇద్దరు స్నేహితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# అనుమతులేంటి...

## సభ నిర్వహించి తీరుతాం

హైదరాబాద్ పెన్ పవర్:
జూబ్లిహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బోరబండలో సభ పెట్టాలనుకున్న బండి సంజయ్‌కు పోలీసులు షాక్ ఇచ్చారు. ఆయన సభకు అనుమతి రద్దు చేశారు. షెడ్యూల్ ప్రకారం ఈరోజు సాయంత్రం బోరబండలో మీటింగ్ జరగాల్సి ఉండగా, భద్రతా కారణాలు చెబుతూ పోలీసులు అనుమతిని వెనక్కి తీసుకున్నారు. ఈ నిర్ణయంపై బీజేపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. "అనుమతి ఇచ్చి తర్వాత రద్దు చేయడమేంటి?" అని వారు ప్రశ్నించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సాయంత్రం బోరబండలో మీటింగ్ జరిపి తీరుతామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. బోరబండ ప్రాంతంలో పోలీసులు భారీగా మోహరించారు. ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈసీ అనుమతి ఇచ్చినా పోలీసులు అనుమతి ఇవ్వకపోవడమేమిటని ఆయన ప్రశ్నించారు. "బోరబండకు నేనొస్తున్నా.. ఎవరు అడ్డుకుంటారో చూస్తా. ఇలాంటి అడ్డంకులు బీజేపీ ఎన్నో సార్లు ఎదుర్కొని పోరాడింది. మళ్లీ కూడా వెనక్కి తగ్గేది లేదు." అని బండి సంజయ్ ప్రకటించారు. ప్రజా కార్యక్రమాలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని ఆయన విమర్శించారు. తెలంగాణలో ప్రజా హక్కుల కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని, ప్రజల మద్దతుతో పార్టీ మరింత బలపడుతుందని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ వివాదంపై పోలీసులు స్పందించారు. తమను ఎవరూ అనుమతి అడగలేదని అది రిటర్నింగ్ అధికారి పరిధిలోకి అంశమన్నారు. కానీ బండి సంజయ్ ఈ వాదనను ఖండించారు. తాము అనుమతి అడిగామని.. అలగే పోలీసులు తిరస్కరించారని ఆధారాలను విడుదల చేశారుకాంగ్రెస్ నేతలు మజ్లిస్ భయంతోనే ప్రచారానికి అనుమతి నిరాకరించారని బీజేపీ నేతలు అంటున్నారు. తమ సత్తా ఏమిటో చూపిస్తామని.. అందరూ బోరబండకు రావాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. స్వయంగా కేంద్ర సహాయ మంత్రి హోదాలో ఉన్న ఆయన ఇలా పోలీసులు అనుమతి నిరాకరించినా.. సభకు పిలుపునివ్వడం సంచలనంగా మారుతోంది.

## ఇల్లంద గ్రామంలో క్షుద్రపూజలు

హైదరాబాద్ పెన్ పవర్:వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని నిర్మానుష్య ప్రాంతంలో నిన్న కార్తీక పౌర్ణమిని కావడంతో చుట్టు చెట్ల మధ్యన రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్రపూజలు చేసి దీపం కలశం తో ఏదో జంతువుని బలిహారణచేసినట్లు ఆనవాళ్లు గుర్తించారు. గతంలో కూడా ఇలానే జరిగినప్పటికీ అధికారులు ఇటుగా దృష్టి పెట్టడం లేదు. వరస క్షుద్ర పూజలతో గ్రామంలో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

## గుళ్లను కూల్చివేసిన దుండగులు

## స్థానికుల ఆందోళన

హైదరాబాద్ పెన్ పవర్:గోదావరిఖనిలో పలు చౌరస్తాలో దారి మైసమ్మ గుళ్లను గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేసారు. మైసమ్మ గుళ్ళ కూల్చివేతపై స్థానికులు ఆగ్రహంతో ఆందోళన కు దిగారు. దైవ భక్తితో ఏర్పాటు చేసుకున్న గ్రామ దేవతలగుళ్లను కూల్చివేయడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా అనాదిగా తమ ఆరాధన స్థలంగా ఉన్న గుళ్లను అకస్మాత్తుగా కూల్చివేయడం వెనుక ఎవరు ఉన్నారో తెలియడం లేదని ప్రజలుఆవేదన చెందుతున్నారు. ఈ ఘటనపై అధికారులు తక్షణమే దర్యాప్తు చేపట్టి బాధ్యులన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రాణాలు తీసిన చీమల భయం...

హైదరాబాద్ పెన్ పవర్:
చీమల ఫోబియాతో బాధపడుతున్న ఓ వివాహిత ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సంగారెడ్డి జిల్లాలో వెలుగు చూసింది. సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. డెడ్‌బాడీ పక్కన దొరికిన సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. సూసైడ్ నోట్ ప్రకారం.. ఆమె చీమల ఫోబియా కారణంగానే ఆత్మహత్యకు పాల్పడినట్టు పోలీసులు నిర్ధారించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లోని శర్వా హోమ్స్‌లో శ్రీకాంత్, మనీషా (25) అనే దంపతులు తన కుమార్తెతో పాటు నివసిస్తున్నారు. అయితే మనీషా గత కొంతకాలంగా చీమలంటే తీవ్ర భయంతో (మైర్మెకోఫోబియా)

బాధపడుతోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు మనీషా కుటుంబ సభ్యులు అమెను ఎన్నో హాస్పిటల్‌కు తిప్పారు. చాలా చోట్ల చికిత్స కూడా తీసుకున్నారు. కౌన్సిలింగ్స్ ఇప్పించారు. కానీ ఎలాంటి ఫలితం లేకపోయింది.దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన మనీషా మంగళవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సాయంత్రం విధుల నుంచి ఇంటికి వచ్చిన భర్త బెడ్‌రూమ్ లోపలి నుంచి గడియపెట్టి ఉండడం గమనించి స్థానికుల సహాయంలో డోర్‌ను బద్దలకొట్టాడు. లోపలికి వెళ్లి చూడగా రూమ్‌లో భార్య ఫ్యాన్‌కు ఉరివేసుకుని విగతజీవిగా కనిపించింది. అది చూసి భర్త కన్నీరుమున్నీరుగా విలపించాడు.ఇక

స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. బాడీ పక్కనే ఉన్న సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ నోట్‌లో శ్రీ.. ఐయాం సారీ.. ఈ చీమలతో బ్రతకడం నావల్ల కావట్లేదు. అన్విని జాగ్రత్తగా చూసుకో.. అన్నవరం, తిరుపతి, ఎల్లమ్మ మొక్కులను తీర్చండి అని రాసుకొచ్చింది. ఈ నోట్ చదివిన కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టుకున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణలో భారీ వర్ష సూచన



హైదరాబాద్ పెన్ పవర్:
మొంథా తుఫాన్ తెలుగు రాష్ట్రాలని అతలాకుతలం చేసేసింది. తుఫాన్ ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని చాలా ప్రాంతాల్లో తీవ్ర నష్టం చవిచూసింది. వేల ఎకరాల్లో పంటలు, ఆస్తి నష్టం జరిగింది. ఇక తుఫాన్ ఎఫెక్ట్ నుంచి తెరుకుంటున్న ప్రజలకు హైదరాబాద్ వాతావరణ శాఖ మరోసారి వర్ష సూచనలు జారీ చేసింది. గురువారం తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతవారణ శాఖ అధికారులు తెలిపారు.ఇక తెలంగాణ రాష్ట్రంలో క్రింది స్థాయి గాలులు ప్రధానంగా ఉత్తర, ఈశాన్య దిశల నుంచి వీస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాలో పొడి వాతావరణం ఉండనున్నట్టు అధికారులు తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం.. గురువారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఇక శుక్ర, శనివారాల్లో రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.మరోవైపు గురువారం వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం వరికోతలు జరిగే సమయం కాబట్టి రైతులు ధాన్యం తడవకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపింది. అలాగే ప్రధాన నగరాల్లో వర్షం కారణంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడే అవకాశం ఉందని.. ఉద్యోగులు త్వరగా ఇళ్లకు చేరుకోవాలని కోరింది.